


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

08 మంగళవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3





## ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

- **ఢిల్లీ జంతర్ మంతర్ లో ఆదివాసీల ధర్నా**
- **ఆదివాసి గిరిజన సంఘం పోలవరం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్**

**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా ఆదివాసీల చట్టాలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, పటిష్టంగా అమలు చేసి ఆదివాసీ ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని ఆదివాసి గిరిజన సంఘం పోలవరం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ కోరారు. ఢిల్లీలో నిన్న ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ ఆధ్వర్యంలో స్ట్రగుల్ కన్వెన్షన్ ఫర్ ఆదివాసీ రైట్స్ అనే సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మధ్యప్రదేశ్,రాజస్థాన్,హర్యానా, త్రిపుర, పశ్చిమ బెంగాల్,కేరళ, అస్సాం, చత్తీస్గఢ్, ఒరిస్సా, తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటుగా అనేక రాష్ట్రాల నుంచి ఆదివాసి ప్రతినిధులు హాజరై ఆ రాష్ట్రాలలోని ఆదివాసీల స్థితిగతులపై చర్చించడం జరిగిందని, జి వో నెంబర్ 3 ను పునరుద్ధరించి ఏజెన్సీలో ఆదివాసీలకే 100% ఉద్యోగాలు కల్పించేటటువంటి ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని,1/70 చట్టాన్ని పరిరక్షించాలని, పోలవరం నిర్వాసితులకు కట్ ఆఫ్ తేదీతో సంబంధం లేకుండా గ్రామాలు ఖాళీ చేసే నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి, మీ కుటుంబానికి పూర్తి నష్టపరిహారం చెల్లించి పురావాసం కల్పించాలని,తీర్మానించడం జరిగింది. చర్చించిన విషయాలను బట్టి చూస్తే దేశవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల పేరుతో , బాక్సైట్ తవ్వకాల పేరుతో, నేషనల్ జోన్ల పేరుతో ఆదివాసీలను నిర్వాసితులను చేయడమే కాకుండా, సరైన విద్య, వైద్యం మరియు రోడ్లు,త్రాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, అది చాలక ఉన్న హక్కులు చట్టాలను తొలగించాలని విశ్వ ప్రయత్నాలు ఈ పాలక ప్రభుత్వాలు చేస్తున్నాయని, ఇది అన్యాయం అని అడిగితే ఆదివాసీలపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేయడం జరిగిందని ఆయన అన్నారు. వేకెన్సీ ప్రాంతంలో ఆదివాసి గ్రామాల్లో గ్రామ సభలు జరిపి ఏ నిర్ణయమైనా ఆదివాసీల ఆమోదంతో చేయాల్సి ఉంటే వాటిని జరపకుండా ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు ఏకపక్షంగా నిర్ణయం అమలు చేస్తున్నారని రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఆదివాసీల హక్కులు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఈరోజు ఢిల్లీలో ధర్నా చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో ఆదివాసీల హక్కులు చట్టాలు కాపాడడం కోసం, యువత భవిష్యత్తు మరియు ఆదివాసీల అభివృద్ధి కొరకు ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ అనుబంధమైన ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి సమాజాన్ని కదిలించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ ధర్నాలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు ఈతపల్లి సిరిమలరెడ్డి సీసం సురేష్ తీగల శ్రీనివాస్ గణేష్ పొడియం శ్రీరామ్ మూర్తి, మొట్టుశీ రాజయ్య తెల్లం తమ్మయ్య సోడి శంకర్ గొర్రె వెంకటేశ్వర్లు ఊయిక కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులలు చేయడం సరికాదు



**ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి రవీందర్**

**నల్లగొండ-సెప్టెంబర్ 7( సత్య నిష్ట):** ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం హోశీ మంత్రుని నియమించాలని శిరీష కు న్యాయం జరగాలని చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున నల్గొండ వన్ టౌన్ ఎస్ఐ సైదులు గారు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది ఈ అక్రమ అరెస్టులతో భయపడేది లేదు సీఎం రేవంత్ రెడ్డి పలుశాఖలను తన దగ్గర పెట్టుకొని పరిపాలన గాడికి వదిలేస్తున్నారు కావున మన దగ్గర ఉన్న శాఖలను వెంటనే నియమించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తుంది రాష్ట్ర మొత్తం అరెస్టయినా మా ఆప్ కార్యకర్తలు విడుదల చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని మరియు ఆడపిల్లలకు రక్షణ కల్పించని ప్రభుత్వం సీఎం దగ్గర ఉన్న హోం శాఖను వెంటనే నియమించాలని డిమాండ్ చేస్తున్నాం హోం శాఖను నియమించే వరకు మా పార్టీ పోరాడుతూనే ఉంటుంది నిరుద్యోగ యువకులకు రెండు లక్షల ఉద్యోగులు నియమించే వరకు వరకు మా పార్టీ పోరాడుతూనే ఉంటుంది.

## చట్టసభల సాక్షిగా ప్రజాస్వామ్య ఖూనీ




- **కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై నిరసన**
- **మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**
- **బీఆర్ఎస్ శ్రేణుల మెరుపు రాస్తారోకో**

**కోదాడ - సెప్టెంబర్ 7 (సత్యనిష్ట)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అప్రజా స్వామిక, నిరంకుశ పోకడ లపై, ప్రజాస్వామ్య దేవాలయ మైన అసెంబ్లీని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కౌరవ సభగా మార్చిందని ధ్వజ మెత్తుతూ, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణ కేంద్రం లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ప్రజా సమస్యల పై అసెంబ్లీలో నిల దీస్తారనే భయంతో బీఆర్ఎస్ పార్టీ శాసన సభ్యుల ను, శాసన మండలి సభ్యుల ను సభ కు రాకుండా పోలీసు బలగాల తో అక్రమంగా అడ్డు కోవడం అత్యంత దుర్మార్గ మైన చర్య అని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి, సీనియర్ నేత తన్నీరు హరీష్ పై పోలీసులు ప్రదర్శించిన దురుసు ప్రవర్తన, దాష్టీ కాన్ని ఖండించారు. కనీసం మహిళా ప్రజా ప్రతినిధులు అని కూడా చూడ కుండా, మహిళల పట్ల పాటించాల్సిన నైతిక విలువల ను పక్కన బెట్టి పోలీసు లతో భౌతిక దాడులు చేయించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయా లకు పరాకాష్ట అని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్ను కోబడిన ప్రజా ప్రతినిధులకే రక్షణ లేక పోతే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తుపాకీలు, లాఠీలతో ప్రతి పక్షాల గొంతు నొక్కాలని చూస్తే తెలంగాణ సమాజం ఊరు కోదని హెచ్చరించారు. అదే విదంగా బీఆర్ఎస్ అగ్ర నేతలు, మహిళా ప్రజా ప్రతినిధుల పై భౌతిక దాడులకు తెగ బడిన



పోలీసుల పై తక్షణమే శాఖా పరమైన మరియు చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. అసెంబ్లీ వేదికగా జరిగిన ఈ దారుణ ఘటనకు ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర ప్రజలకు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు.

# సూర్యాపేట జిల్లా డివైఎఫ్ఐ 2వ, మహాసభ జయప్రదం చేయండి

**కేశగాని భద్రయ్య డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పిలుపు**



కోదాడ - సెప్టెంబర్ 7 (సత్యనిష్ఠ) సూర్యాపేట జిల్లా డివైఎఫ్ఐ మహాసభను జిల్లా నలుమూలల నుండి పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కేసగాని భద్రయ్య పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతీ, యువకులను మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన ఉత్సవాలు నిర్వహించడం బాధాకరం. ఏమి చేశారని ఉత్సవాలు నిర్వహించారని భద్రయ్య అన్నారు. జాబ్ క్యాలెండర్ లేదు, నిరుద్యోగ భృతి లేదు, ఫీజు రియంబర్ మెంట్ వేల కోట్లు బకాయి పెండింగ్ జీవో 97 చీకట్లు, గురుకులాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు విద్యార్థులకు ఉచిత ఎలక్ట్రానిక్ స్కూటీల మోసం ఇలాంటి మోసాలతో విద్యార్థి లోకాన్ని దారుణంగా వంచించింది. కాంగ్రెస్ కుంభ కోణాలు కుమ్ములాటలు, మాయా మాటలు, అవినీతి జోరు, ఆధిపత్య పోరు పరిపాలన అయోమయం తెలంగాణ ఆగమాగం భద్రయ్య అన్నారు. సూర్యాపేట నలుమూలల నుండి 8వ తారీకు జరగబోయే డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఆశిస్తున్నాము.

## ఘనంగా ఎల్ఐసీ వారోత్సవాలు

**విజేతలకు బహుమతులు, 70 ఏళ్లుగా విశ్వసనీయ సేవలు**




కోదాడ - సెప్టెంబర్ 7 (సత్యనిష్ఠ) భారతీయ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసీ) కోదాడ శాఖ యందు గత వారం రోజులుగా నిర్వహిస్తున్న వారోత్సవాల వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ వేడుకల సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ఏజెంట్లు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు నిర్వహించిన వివిధ పోటీల లో గెలు పొందిన విజేతల కు బహుమతులను బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ?ఈ సందర్భంగా మేనేజర్ రమేష్ రెడ్డి మాట్లాడు తూ గత 70 సంవత్సరాలుగా దేశ ప్రజలకు సేవలు అందిస్తున్న ఎల్ఐసీ ఏడు దశాబ్దాలుగా దేశ ప్రజల నమ్మకాన్ని గెలుచు కుందని, సంస్థ మరింత అభివృద్ధి చెందేలా ఉద్యోగులు, ఏజెంట్లు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో అధికారులు శ్రీనివాస్, నీలిమారెడ్డి, అమర్ సింగ్, రాజశేఖర్, డెవలప్మెంట్ అధికారులు రమేష్, శేషు, క్లాస్ 3 ఉద్యోగులు విజయశంకర్, కన్నయ్య, సువర్ణరాణి, సీనియర్ ఏజెంట్ బి వీరారెడ్డి ఏజెంట్ల సంఘం నాయకులు మోహన్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో తీవ్ర హక్కుల ఉల్లంఘన.. నిద్రపోతున్న గిరిజన సంక్షేమ శాఖ

- **పార్టీ డబ్బాలు కొట్టుకోవడానికి , సంక్షేమ పథకాల**
- **ఆర్భాటానికే ప్రజా ప్రతినిధుల పరిమితి**
- **ఏజెన్సీ చట్టాలు అమలు విషయంలో చిత్తశుద్ధి చూపించండి**
- **ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్**



విఆర్ పురం-సత్యనిష్ఠ

పోలవరం జిల్లా పోలవరం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసుల రాజ్యాంగ, చట్టబద్ధమైన భూ హక్కులు తీవ్రంగా ఉల్లంఘనకు గురవుతున్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకురాలు బల్లెం గంగాభవాని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడారు. షెడ్యూల్డ్ ప్రాంత భూ బదలాయింపు నిరోధక చట్టం 1/70 చట్టం నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘిస్తూ, ఏజెన్సీ పరిధిలో భారీ ఎత్తున అక్రమ కట్టడాలు, నివాస గృహాలు, వ్యాపార సముదాయాలు మరియు అక్రమ విడిదులు రిసార్టులు నిర్మించి హక్కుల దోపిడీకి పాల్పడుతున్న గిరిజనేతరులపై చట్టప్రకారంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. కేవలం కాగితాలకే పరిమితమవుతున్న చట్టాల వల్ల ఆదివాసులకు ఒరిగేదేమీ లేదని, చట్టాలను సక్రమంగా అమలు చేయనప్పుడు భారత పరిపాలనా సేవ (ఐఏఎస్) అధికారులు కలెక్టర్లుగా, ప్రాజెక్టు అధికారులుగా ఉన్నా ఆదివాసులకు ఎటువంటి ఉపయోగం లేదని ఆమె మండిపడ్డారు. భూ బదలాయింపు చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై, 1/70 చట్టానికి 1978-79లో చేసిన సవరణల్లోని కీలక సెక్షన్ల ప్రకారం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఏజెన్సీ పరిధిలో ఆదివాసీల ఆస్తులను అక్రమంగా ఆక్రమించడాన్ని నిషేధించే సెక్షన్ 3(1), అక్రమ ఆక్రమణదారులను తక్షణమే ఖాళీ చేయించి భూమిని స్వాధీనం చేసుకునే అధికారాన్ని ఇచ్చే సెక్షన్ 3(5), అలాగే చట్టాన్ని ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించేందుకు నిర్దేశించిన సెక్షన్ 6ఏ(1) లను కఠినంగా అమలు చేయాలని కోరారు. చట్టాలను ధిక్కరించి ఆక్రమణలకు పాల్పడుతున్న గిరిజనేతరుల తో పాటు, చట్టాలను అమలు చేయడంలో విఫలమవుతున్న బాధ్యతారాహిత్య అధికారులపై కూడా నేరపూరిత క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఏజెన్సీలోని మండల కేంద్రాలన్నీ గిరిజనేతరుల వ్యాపార దుకాణాలతో నిండిపోయి కళ్ల ముందే చట్టాల ఉల్లంఘన, హక్కుల దోపిడీ జరుగుతుంటే ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు. ఆదివాసీ శాసనసభ్యులు కేవలం తమ రాజకీయ పార్టీల ప్రచారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఆర్భాటాలకు మాత్రమే పరిమిత మయ్యారని దుయ్యబట్టారు. ఏ రిజర్వేషన్ ఆధారంగా గెలిచారో ఆ ప్రాంత హక్కులు, చట్టాల పరిరక్షణను పూర్తిగా మరచిపోయా రని, ఇటువంటి ప్రజాప్రతినిధుల తీరు వల్లే ఆదివాసీల హక్కులు నీరుగారిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇస్తున్న అర్జీలు కూడా సరిగ్గా పరిష్కారం కావడం లేదని, సమస్య తీర్చకుండానే దరఖాస్తులను ముగిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణకై ఆదివాసీ సంక్షేమ పరిషత్ క్షేత్రస్థాయి నుండి న్యాయస్థానాల వరకు పోరాటాన్ని కొనసాగిస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు కారు అరుణ కుమారి, లండ శారదాదేవి, తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగానికి సలీం షరీఫ్ సేవలు అమూల్యమైనవి

- **అంకిత భావానికి దక్కిన అరుదైన గౌరవం**
- **ఎంఈవో సలీం షరీఫ్‌ను సన్మానించిన గుండెపంగు రమేష్**



కోదాడ - సెప్టెంబర్ 7 (సత్యనిష్ఠ) పట్టణ లోని, స్థానిక బాలుర ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ సలీం షరీఫ్ రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ పురస్కారం అందుకోవడం పట్ల కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండె పంగు రమేష్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం బాలుర ఉన్నత పాఠశాలలో సలీం షరీఫ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల అంకిత భావానికి, విద్యా సేవలకు దక్కిన అరుదైన గౌరవం, ఈ అవార్డు అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సలీం షరీఫ్ ఈ పురస్కారాన్ని స్వీకరించడం కోదాడ కే గర్వ కారణ మన్నారు. ఉపాధ్యాయుడిగా, హెచ్ఎంగా, ఎంఈవోగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచడంలో, పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంలో ఆయన కృషి అభినంద నీయమన్నారు. బాసర ఐఐఐటీ, స్కాలర్‌షిప్‌లలో విద్యార్థులు సీట్లు సాధించేలా ప్రోత్సహించారని, దాతలు, పూర్వ విద్యార్థుల సహకారం తో పాఠశాల మౌలిక వసతులు అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ?ఈ కార్యక్రమంలో పాస్టర్ యెషయా, గంధం పాండు, బరపటి కోటేశ్వర రావు, కుడుముల రాంబాబు, అమర బోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే టెట్ పరీక్ష

- **ఎస్పీఆర్ పాఠశాల పరీక్షా కేంద్రం అభ్యర్థులకు లిఫ్ట్, ఇతర సౌకర్యాలు కల్పిస్తాం: డీఈఓ పి. సుసీందర్‌రావు**

**నల్లగొండ, సెప్టెంబర్ 7( సత్య నిష్ఠ):** ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారు టెట్ పరీక్షలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ తొలిసారిగా ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం, బుధవారం జిల్లాలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు టెట్ పరీక్షకు హాజరుకానున్నారు. నల్లగొండ పట్టణంలోని ఎస్పీఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం నాలుగో అంతస్తులో ఉండడంతో అక్కడికి చేరుకోవడానికి లిఫ్ట్‌ను వినియోగించుకునే విషయంలో అభ్యర్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ముఖ్యంగా మహిళా అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై



పీఆర్‌టీయూ--టీఎస్ మహిళా ప్రతినిధి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీమతి కళావతి, జిల్లా అధ్యక్షులు కాలం నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల జాన్‌రెడ్డి, సయ్యద్ యూసుఫ్ పాషా తదితరుల నాయకత్వంలో ఉపాధ్యాయ ప్రతినిధులు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులందరికీ తగిన వసతి, మౌలిక సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా లిఫ్ట్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుసీందర్‌రావు స్పందిస్తూ, పరీక్ష రాసే అభ్యర్థులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. తాను స్వయంగా పరీక్షా కేంద్రంలో ఉండి పరీక్ష జరిగే రెండు రోజులు అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే అభ్యర్థుల సౌకర్యార్థం లిఫ్ట్‌ను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసినట్లు పీఆర్‌టీయూ నాయకులు సయ్యద్ యూసుఫ్ పాషా తెలిపారు. టెట్ పరీక్షకు హాజరయ్యే ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు తీసుకున్న చర్యలపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# రేపు డిగ్రీ,పీజీ కాలేజీల బంద్‌కు బీసీ జేఏసీ పూర్తి మద్దతు

- **ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేయండి**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**



**హైదరాబాద్–సెప్టెంబర్ 7 (సత్య నిష్ఠ):** గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నింటిని విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ,పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఇచ్చిన బంద్ కు బీసీ జేఏసీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తెలిపారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకుంటే వారు ఏ విధంగా చదువుకుంటారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు కాంట్రాక్టర్లకు నిమిషాల మీద వేల కోట్లు కేటాయిస్తున్న ప్రభుత్వం దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల విషయంలో మాత్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

# స్వచ్ఛ వాయు సర్వేక్షణలో నల్గొండకు జాతీయ స్థాయి గుర్తింపు

- **ఎన్సీఏపీ వార్డు స్థాయి స్వచ్ఛ వాయు సర్వేక్షణ--2026లో కేటగిరీ--3లో 2వ ర్యాంక్**
- **అవార్డుతో పాటు రూ.20 లక్షల నగదు బహుమతి**

**నల్లగొండ–సెప్టెంబర్ 7 (సత్య నిష్ఠ)**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో మరో ప్రతిష్ఠాత్మక గుర్తింపు సాధించింది. కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌లో భాగంగా నిర్వహించిన వార్డు స్థాయి స్వచ్ఛ వాయు సర్వేక్షణ--2026లో దేశవ్యాప్తంగా 130 పట్టణ స్థానిక సంస్థలు పాల్గొనగా, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ నంబర్–16 కేటగిరీ--3లో జాతీయ స్థాయిలో 2వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా రూ.20 లక్షల నగదు బహుమతితో కూడిన అవార్డును నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ బి. వంశీకృష్ణ వార్డు నంబర్–16 కార్పొరేటర్ శ్రీమతి పెరిక స్వాతి స్వీకరించారు. సెప్టెంబర్ 7న న్యూఢిల్లీలోని ఇందిరా పర్యావరణ భవన్‌లో గంగా ఆడిటోరియంలో జరిగిన స్వచ్ఛ వాయు దివస్--2026 కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ చైర్‌పర్సన్ రాజేష్ వర్మ కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి తన్మయ్ కుమార్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ అండ్ స్పెషల్ సెక్రటరీ




సుశీల్ కుమార్ అవస్థిలిలి, అదనపు కార్యదర్శి ఆశుతోష్ అగ్నిహోత్రి అదనపు కార్యదర్శి మరియు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్‌పర్సన్. అమందీప్ తదితరులు హాజరయ్యారు. ఇందులో భాగంగా నిర్వహించిన సర్వేక్షణలో గాలి నాణ్యత మెరుగుదల, రహదారి దుమ్ము నియంత్రణ, ఘన వ్యర్థాల నిర్వహణ, పచ్చదనం పెంపు, ప్రజల్లో అవగాహన వంటి అంశాలపై పట్టణ స్థాయిలో చేపట్టిన చర్యలను పరిగణనలోకి తీసుకున్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లిలిజంక్షన్ల అభివృద్ధి, ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, బ్లాక్ ప్లాంటేషన్, ట్రాఫిక్ కారిడార్లలో పచ్చదనం పెంపు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల రూపాంతరం, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ప్లాంట్ వంటి చర్యలను చేపట్టింది.

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. ఈ జాతీయ స్థాయి అవార్డు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌కు గర్వకారణం. నల్గొండ ఎమ్మెల్యే, రోడ్లు--భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహాయ సహకారాలతో నల్గొండ నగర అభివృద్ధికి మరింత వేగం తీసుకువచ్చి, అన్ని డివిజన్లలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక పట్టణ సౌకర్యాలు కల్పిస్తూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్--1 కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం అని మేయర్ తెలిపారు. కమిషనర్ బి. వంశీకృష్ణ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారం, మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో నల్గొండ నగరానికి మరింత మెరుగైన పట్టణ మౌలిక వసతులు, ఆధునిక పౌర సౌకర్యాలు, పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చదనం, సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను అందించే దిశగా చర్యలు కొనసాగిస్తాం. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నల్గొండ నిర్మాణానికి మరింత సమన్వయంతో పనిచేస్తాం" అని కమిషనర్ తెలిపారు. కేటగిరీ--3లో జాతీయ స్థాయిలో సాధించిన 2వ ర్యాంక్‌తో పాటు రూ.20 లక్షల నగదు బహుమతితో లభించిన ఈ అవార్డు నల్గొండ నగర అభివృద్ధి ప్రస్థానంలో మరో కీలక మైలురాయిగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు యార శ్రీను**



**నల్లగొండ/ నకిరేకల్–సెప్టెంబర్ 7( సత్య నిష్ఠ ):** తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి వర్గంలో ఖాళీగావున్నా హోం శాఖ, విద్య శాఖ లతో పాటు వివిధ శాఖలను బర్తిచేయ్యాలని డిమాండ్ తొ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమనికి పిలుపునివ్వగా నల్లగొండ జిల్లా నుండి నాతోపాటు అప్ నాయకులు కార్యకర్తలు పాల్గొనకుండ ముదస్తూ అక్రమ అరెస్టులనుచెయ్యడన్ని కన్ డీస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం బుద్ధి, జ్ఞానం, చిత్తశుద్ధి వున్నా ఓమ్, విద్య శాఖ మంత్రులను నియమించి రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యలను, అత్యాచారాలను, డ్రగ్స్ మ్యాపియని, దోపిడీ అక్రమాలకు అడ్డుకోవాలని,శాంతి భద్రతాలను, కాపాడాలని అలాగే ప్రవేట్ విద్య సంస్థలం పీజు దోపిడీలను, అరికట్టాలని ప్రభుత్వం విద్యాలయాల్లో సిబ్బంది తొ పాటు మొలిక వసతులు కల్పించి, పీజు రియాంబర్స్ మెట్ వెంటనే విడుదల చేయాలనీ కోరుచున్నాము అదేవిదంగా మా నల్లగొండ జిల్లా నుండి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని హోమ్ శాఖ మంత్రి గా నియమిస్తే రాష్ట్ర ప్రజలకు శాంతి భద్రతలకు విగతం కలగకుండా ఉంటుందని డిమాండ్ చేతున్నాము.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మళ్ళీ మీరు ముఖ్యమంత్రి కావలనంటే కాలిగా వున్నా మంత్రి శాఖలను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాం.